Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 247 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :247 | గురువారం 4 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

## లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కానీయం

వాటిని పీపీపీ మోడల్‌లో అభివృద్ధికి చర్యలు

విజయవాడ, తిరుపతిలో మల్టీ పర్పస్ కాంప్లెక్స్ ల నిర్మాణం

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు వాటిని పీ.పీ.పీ మోడల్ లో అభివద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటో నగర్ లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటో నగర్ లో 1 ఎకరా లిడ్ క్యాప్ సలాల్లో మల్టీ పర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసే అంశంపై - మిగతా3లో



## రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలగా మార్చాలి

- గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు
- "అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం..
- ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- చాలా ఏళ్లు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాను
- అప్పుడు సంక్షేమం కోసం అప్పులు చేసేవారు
- గత ప్రభుత్వంలో అన్ని తాకట్టులో పెట్టడం చూశా. విశాఖలో ప్రజాధనంతో కట్టిన రుషికొండ ప్యాలెస్ పెచ్చులు ఊడిపోయాయని తెలిసింది
- అదే రూ.600 కోట్లు ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యేది

## రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే

# ఖబడ్దార్

- కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారు
- దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశాం
- రూ.3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నాం
- "సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం
- యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

అన్ని జిల్లాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో ఎరువుల లభ్యతపై సీఎం మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశామని, రూ.3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ ఎరువులపై విష ప్రచారం చేస్తోందని - మిగతా3లో

## భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం

- కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు
- గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ కొనుగోలుకు సిద్ధం
- భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యాతో చర్చలు



## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌ల్లో ఏపీ చేనేత వస్త్రాలు

- ఆయా సంస్థలతో ఒప్పందం
- పెరిగిన చేనేత వస్త్రాల వినియోగం
- నేతన్నలకు 365 రోజుల ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అనంతపురం**

చేనేత వస్త్రాలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, జియో మార్ట్‌లలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈమేరకు ఆయా సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల వినియోగదారులకు నేరుగా వారి ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలు అందించేలా చర్యలు తీసుకున్నట్లు బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. ఇంకా ఆమె ఏమన్నారంటే.. సీఎం చంద్రబాబు నాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైంది. నేతన్నల అభివద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోంది. - మిగతా3లో



## పాక్, అఫ్ఘాన్ మైనార్టీలకు కేంద్రం ఊరట..

- పౌరసత్వ నిబంధనలు సడలింపు
- ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తాం
- తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం

## ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని

# నడుపుతారా?

- యూరియా కొరత, రైతుల అవస్థలపై వైఎస్ జగన్ ట్వీట్
- చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై ఆగ్రహం
- "మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే
- బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు?
- మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు
- పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ?



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

"చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు.. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా?" అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. "మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. - మిగతా3లో




## సీఏఏ కింద ముగ్గురు విదేశీయులకే పౌరసత్వం కల్పించాం

- పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మరో 9 మంది అంశం పర్యశీలినలో ఉన్నట్లు సీఎం వెల్లడి
- సుమారు 20 నుంచి 25 లక్షల మందికి అస్సాంలో పౌరసత్వం ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయి
- కానీ ఇప్పటికి 12 దరఖాస్తులే అందాయి

## 'పంజాబ్ డబ్బు పంజాబ్ ప్రజలకే'

- రూ.3.25 కోట్ల నిధులు ప్రకటించిన రాఘవ్ చద్దా
- 'ఇది పంజాబ్ డబ్బు. పంజాబ్ ప్రజల కోసం
- పంజాబ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం, పునరావాసం కోసం ఈ నిధులు వినియోగిస్తాం





## కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం

- భాజపా తీర్థం పుచ్చుకుంటారని విమర్శలు
- సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గీయుల మధ్య కాక చల్లారడం లేదు
- పార్టీని వీడి భాజపా తీర్థం పుచ్చుకుంటారని ఇరువురి మద్దతుదారులు పరస్పరం విమర్శలు
- రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను పదవి నుంచి తప్పించారనే ఆరోపణలు

## నాడు చెత్తకు పన్ను వేశారు... మరి నేడు ఏమంటారు
## 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 03 :**
కుప్పం పట్టణ పరిధిలో దలవాయి కొత్తపల్లి ప్రాంతంలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని కమిషనర్ శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ పర్యవేక్షించారు. స్థానిక ప్రజల నుండి పొడి చెత్తను సేకరించిన పురపాలక సంఘం అధికారులు వాటి విలువకు తగ్గట్టు నిత్యవసర సరుకులను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త రహిత సమాజ స్థాపనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు చెత్త సేకరణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గృహిణులు చెత్తను రోడ్డు పై వేయకుండా వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఐటిసి సంస్థ సహకారంతో పొడి చెత్త, తడి చెత్త వేరుచేసి పురపాలక సంఘం సిబ్బందికి అందించిన వారికి ప్రోత్సాహకంగా నిత్యవసర సరుకులు ఇస్తున్నట్టు తెలిపారు. పట్టణ పరిధిలో ఉన్న 25 వార్డులలో రోజుకు ఒక వార్డు పరిధిలో ఈ వాహనం అందుబాటులో ఉంటుందని, పొడి చెత్తను అందించిన వారికి వాటి విలువకు తగ్గట్టు నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం 11వ క్లస్టర్ ఇంచార్జి మాట్లాడుతూ ఆనాడు వైసిపి ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేయడంపై తీవ్రస్థాయిలో స్పందించారు. సుమారు 200 సంవత్సరాలు భారతదేశాన్ని పాలించిన బ్రిటిష్ వారు సైతం చెత్త పై పన్ను వేసిన దాఖలాలు లేవని, అలాంటిది 2019 24 మధ్య కాలంలో ప్రజలపై చెత్త పన్ను భారాన్ని విధించిన వైసిపి ప్రభుత్వం చెత్త ప్రభుత్వంగా చరిత్రలో నిలిచి పోతుందన్నారు. అలాంటివారు నేడు ముఖ్యమంత్రి చేస్తున్న పనులను చూసి బుద్ధి తెచ్చుకోవాలని, పరిపాలన ఎలా సాగించాలో నేర్చుకోవాలని అన్నారు.

## గుత్తివారి పల్లి బాధితులను పరామర్శించిన
## శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి





**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 03 :**
రేణిగుంట మండలం గుత్తివారిపల్లిలో కలుషిత నీరుత్రాగడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వైద్యులను ఆదేశించారు.పంచాయతీ అధికారులను వెంటనే గుత్తి వారి పల్లె నందు పారిశుద్ధ్యం మరియు త్రాగునీటి వ్యవస్థలను మెరుగుపరచాలని అదేవిదంగా ఆర్వో ప్లాంట్ వాటర్‌ను పరీక్ష చేసి దానికి ప్రత్యామ్నాయ త్రాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా చికిత్స అవసరమయ్యే వారికి మరింతగా వైద్య సదుపాయాలు ఏర్పాట్లు, బాధితులకు భోజనాలు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉద్యోగులకు ఇచ్చిన
## హామీలను అమలు చేయాలి- ఎస్టీయూ



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జగన్నాథం డిమాండ్ చేశారు. బుధవారం నాడు వరదయ్య పాళెం మండలంలో వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు- సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల, బత్తల వల్ల నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి15 నెలలు అవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించి తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 25 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని డిమాండ్ చేశారు.అనంతరం డివిజన్ కన్వీనర్ ఊడి సుధాకర్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన మూల్యాంకన విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాఆర్థిక కమిటీసభ్యులు చింపిరి శ్యామసుందర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టి చెంగయ్య, వెంపల్ల చిన్నయ్య, పూడి శ్రీనివాస్ యాదవ్, పరందామయ్య, రంగనాథ్, వెంకటేశ్వర్లు, మీరయ్య, సుగుణ, మునెమ్మ తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీలేరు గ్రామపంచాయతీకి భూస్వామ్యం బదలాయింపు




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:**
అన్నమయ్యజిల్లా పీలేరు మండలం సైనిక్ నగర్‌లో ప్రజలకోసం మురికినీటి పారుదల సమస్యను పరిష్కరించేందుకు,తెలుగు దేశం నాయకులు కోటపల్లి బాబు రెడ్డి సుమారు రూ.7 లక్షల విలువ చేసే ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేసి, పీలేరు గ్రామపంచాయతీ పేరిట రిజిస్టర్ చేయించారు. ఈ స్థలాన్ని అధికారికంగా ప్రజల అవసరాల కోసం ఉపయోగించ బడేలా, అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి సమక్షంలో, పీలేరు అభివృద్ధి అధికారి లతీఫ్ ఖాన్‌కు బదలాయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, రౌద్రాల అంకాలమ్మ, గుడి చైర్మన్ రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోలు బాధ్యతగా పనిచేయాలి

**15 ఆర్థిక సంఘం నిధులు స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులతో చర్చించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలి**
**ఎస్సీ, ఎస్టీ కాలనీలలో వివిధ మౌలిక వసతులు కొరకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలి**
**పనులు పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలి**
**ప్రతి అభివృద్ధి పనికి జియో ట్యాగ్ ఉండాలి**
**గ్రామాలలో త్రాగునీటి మోటార్లను సైతం మరమ్మతుల్లేకుండా చూడాలి**
**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 3:**
ఎస్సీ, ఎస్టీ కాలనీలలో వివిధ మౌలిక వసతులు కల్పన కొరకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జడ్పీకార్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశం మందిరంలో జిల్లాలో 15 ఫైనాన్స్ నిధులపై వివిధ మండలాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. సంబంధిత ఎంపీడీవోలతో, పంచాయతీరజ్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఎస్సీ ఈ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో చేపట్టి పలు అభివృద్ధి పనులలో నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. గ్రామాలలో చేపట్టే పలు అభివృద్ధి పనులు ఆయా గ్రామ సర్పంచులతో చర్చించి, అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకుని పోయి పనులు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, గ్రామాలలో పాఠశాలలు, అంగ న్వాడి కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, కిచెన్ షెడ్లు,ఆరో ప్లాంట్లు, సిసి రోడ్లు ఇతర పనులు వివిధ మండలాలలో ఎలా అమలు చేస్తున్నారు ఆరా తీశారు, వెదురు కుప్పం మండలం, ఐరాల, తవణంపల్లి, శాంతిపురం, గుడిపాల, ఎంపీడీవోలను ఆరా తీశారు,24-25 ఆర్థిక సంవత్సరం నందు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 23 వర్కులు పెండింగ్లో ఉన్నాయి,25-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 119 వర్క్ లో పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరితగతిగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెండు లక్షల లోపల ఉన్న పిఆర్ శాఖ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కాలనీల ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందజేయవలెనని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం అమలులో భాగంగా జిల్లాలో 16 మండలాలు ఎంపిక చేయడం జరిగిందని ఈ పథకం ముఖ్య ఉద్దేశం 50శాతం కంటే ఎక్కువ షెడ్యూల్డ్ కులాల జనాభా ఉన్న గ్రామాల సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించింది. ఈ ప్రణాళిక ద్వారా, గ్రామాల్లోసామాజిక- ఆర్థిక ప్రగతికి అవసరమైన మౌలిక వసతులను అందించడం, ఉన్న లోటుపాట్లను పూరించడం మరియు అభివృద్ధి రంగాల్లో సంపూర్ణత సాధించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది అందులో భాగంగా బంగారుపాలెం మండలానికి సంబంధించి 4 యూనిట్ల పనులకు గాను రూ. 9 లక్షలు, చిత్తూరు మండలానికి 4 యూనిట్ల పనులకు గాను రూ. 16.35 లక్షలు, గంగాధర నెల్లూరు మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ. 20 లక్షలు, గుడిపాల మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ. 23.75 లక్షలు, గుడుపల్లి మండలానికి 5 యూనిట్ల పనులకు గాను రూ. 20 లక్షలు, ఐరాల మండలానికి 5 యూనిట్ల పనులకు గాను రూ. 14.29 లక్షలు, కార్వేటి నగరం మండలానికి 1 యూనిట్ పనులకు గాను రూ. 0.60 లక్షలు, నింద్ర మండలానికి 4 యూనిట్ల పనులకు గాను రూ. 19.80 లక్షలు, పాలసముద్రం మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ. 29.40 లక్షలు, పులిచెర్ల మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ. 16.08 లక్షలు, రామకుప్పం మండలానికి 15 యూనిట్ల పనులకు గాను రూ. 56.92 లక్షలు, ఎస్ఆర్ పురం మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ. 16.50 లక్షలు, తవణంపల్లి మండలానికి 5 యూనిట్ల పనులకు గాను రూ. 20 లక్షలు, వెదురుకుప్పం మండలానికి 1 యూనిట్ల పనులకు గాను రూ. 2.10 లక్షలు, విజయపురం మండలానికి 8 యూనిట్ల పనులకు గాను రూ. 22.90 లక్షలు, యాదమరి మండలానికి 7 యూనిట్ల పనులకు గాను రూ. 17.50 లక్షలతో మొత్తం జిల్లాలో 89 యూనిట్ల పనులకు గాను 305.19 లక్షల విలువతో పనులు జరిగాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. తాగునీటి పనులు ఆమోదం పొందిన మొత్తం 626 పనులకు రూ. 21.09 కోట్లు అంచనా వ్యయంతో 338 పనులు పూర్తి అయినవని, పిఆర్ పనులకు సంబంధించి ఆమోదం పొందిన మొత్తం 438 పనులు రూ. 26.22 కోట్లు అంచనా వ్యయంతో 216 పూర్తయిన పనులు రూ. 8.70 కోట్లతో పూర్తి చేసి మొత్తం ఆమోదం పొందిన మొత్తం పనులు 1064 గాను 554 పనులు 18.63 కోట్లతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటనారాయణ, వివిధ మండలాల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మహారాణులుగా చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:**
మహిళలను మహారాణులుగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేయమని పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దిగువపల్లి పంచాయతీ బోయకొండ గంగమ్మ పాదాల చెంత నియోజకవర్గస్థాయిలో స్త్రీ శక్తి విజయోత్స వ సభ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అరాచకం జరిగిందని దాన్ని గుర్తించిన మహిళలందరూ రాష్ట్ర భవిష్యత్తు కోసం పిల్లల ఎదుగుదల కోసం నారా చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రి గా గెలిపించు కున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని దీనిపై వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో అపద్ధ పు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఎవరికైనా తెలుసుకోవాలని ఉంటే బోయ కొండలోనే చర్చిద్దాం రండంటూ సవాల్ విసిరారు, దీనంతటికీ ఇక్కడే మహిళలు ఉన్నారని వారే తగిన సమాధానం చెబుతారని ఆయన అన్నారు. మహిళల కోసం అహర్నిశలు శ్రమించే చంద్రబాబునాయుడు మరల 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండాలని మహిళా మణులు అందరూ శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను కోరుకోవాలని, ఈ క్రమంలోనే స్త్రీ శక్తి విజయోత్సవ సభ బోయకొండలో ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మహిళలకు మూడు సిలిండర్లు రాష్ట్రమంతా ఎక్కడికైనా ఎంపిక చేయబడ్డ బస్సుల్లో ప్రయాణించే విధంగా ఉచితబస్సు తల్లికి వందనం వంటి వాటిని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అభివృద్ధిని రెండు కల్లులా భావించే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును అందరం ఆశీర్వదించాల ని ఆయన ఈ సందర్భంగా కోరారు, అనంతరం పుంగనూరు నియోజ కవర్గం లోని 280 స్వయం సహాయక సంఘాలకు రూ 42.50 కోట్లు బ్యాంకు రుణాలను మెగా చెక్కురూపంలో మహిళలకు అందించారు. తొలుత ప్రాథమిక పాఠశాల నుంచి సభా స్థలికి గొప్ప ర్యాలీగా వచ్చారు. సభ అయిన తర్వాత చల్ల రామచంద్రారెడ్డి మహిళలతో కలిసిబోయ కొండ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, నాయకులు మాదిరాజు లక్ష్మణ్‌రాజు, మాదిరాజు ప్రదీప్ రాజు, మాదిరాజు, రామకృష్ణం రాజు,శ్రీధర్ రాజు, గిరి, బోయకొండ సుబ్బు, రెడ్డి, సోము, బోయకొండ శివన్న, పూల చంద్రమౌళి, నాగిరె డ్డిపల్లి కుమార్ రెడ్డి, తాసిల్దార్ పార్వతి, ఎంపీడీవో లీల మాధవి, వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం, నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి వేలాదిగా స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



**అతిసార బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం**
## గుత్తివారి పల్లిలో ఆందోళన
**వైద్య సహాయం పెంచాలని ఆదేశాలు**





**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03 :**
రేణిగుంట మండలం గుత్తివారిపల్లి గ్రామంలో అతిసార వ్యాధివ్యాప్తి ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే పలువురు గ్రామస్థులు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురై బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బుధవారం బాధితులను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పరామర్శించి, పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్సీ బాధితుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుత్తివారిపల్లి గ్రామంలోని దాదాపు 60 మంది దాకా కలరాతో ఆసుపత్రిలో చేరడం బాధాకరమన్నారు. నీటి కాలుష్యంతోనే గ్రామస్తులకు కలరా సోకిందని తెలిపారు. ఇది ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమని అన్నారు. వర్షాకాలపు సీజన్లో ప్రతి ఒక్కరు వేడిచేసిన నీరుని తాగాలని సూచించారు. దాదాపు అన్ని రోగాలు నీటి ద్వారానే వస్తాయని తెలిపారు. నీరు కలుషితం వల్లే ఇలాంటి ఘటనలు సంభవిస్తాయన్నారు.గత ప్రభుత్వంలో ఇలాంటివి ఎక్కడ చోటు చేసుకోలేదని 104 వైద్య సేవల ద్వారా అవగాహన విస్తృతం గా కల్పించే వారమన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఇది ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యమేనని ఇలాంటివి పునరావడం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. తక్షణం స్పందించిన బాలాజీ హాస్పిటల్ యాజ మాన్యాన్ని డాక్టర్లను అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి
## ఇంచార్జ్ చల్లా బాబు



**పుంగనూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:**
మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు అన్నారు. బుధవారం పుంగనూరు నియోజకవర్గంలో శ్రీ శక్తి విజయోత్సవసభ నిర్వహించారు. ర్యాలీగా వచ్చారు చల్లా బాబుకు పూలవర్షంతో మహిళలు ఘనస్వాగతం పలికారుఈ సందర్భంగా చాలా చల్లా బాబు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి దారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం అనేక అభివృద్ధి కార్యక్ర మాలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతు న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దా నాల్లో సూపర్ సిక్స్ అమలు చేస్తున్న ఏకై క ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు ,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఒక వరం లాంటిది అలాగే మహిళలు కట్టెల పొయ్యి వద్ద వంట చేసే టప్పుడు ఇబ్బంది. పడకూడదు అనే ఉద్దేశంతో దీపం అనే పథకాన్ని అమలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రస్తుతం ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగాఇస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు 75 సంవత్సరాల వయసులో ప్రజల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు కష్టపడు తున్నారు. ఇంకా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా కొనసాగించే విధంగా మహిళా తల్లులు ఆశీర్వదించాలని మహిళలను కోరారు. బోయకొండ గంగమ్మ తల్లి దీవెనతో అందరూ చల్లగా ఉండాలిగత ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం అని చల్ల బాబు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మోహన్ నాయుడు, ఆరు మండలాల టిడిపి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

# రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. "సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం. యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. త్వరలో 2.71లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది. నాలుగేళ్లలో సగటున 36.71లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వాడాలనుకున్నాం. గత పదిరోజుల్లో 25వేల మె.ట యూరియా పంపిణీ చేశాం. మరో పది రోజుల్లో 44,580 మె.ట యూరియా వస్తోంది. ఏ రైతుకు యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించాం. ఆధార్ ద్వారా ఎవరికెంత యూరియా కావాలో పంపిణీ చేస్తాం. ఎరువుల అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. రాష్ట్రంలో నేర్థులు ఎక్కువయ్యారు. కృష్ణా జిల్లాలో యూరియా లారీని వైకాపా నేత అడ్డుకొని వివాదం చేశాడు. రైతుల ముసుగులో వైకాపా కార్యకర్తలు రాజకీయాలు చేస్తే ఖబడ్దార్. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారని ఎవరు చెప్పారు? ప్లాంట్ సమర్థతను పెంచడానికి కొన్ని సర్వీసులను ఔట్‌సోర్సింగ్ చేస్తారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.12వేల కోట్లు నిధులు వచ్చాయి. ఔట్‌సోర్సింగ్ నెపంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఫేక్ రాజకీయాలు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. సామాజిక మాధ్యమాల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే సహించం.




ఎరువుల కొరత ఉందని చెబితే.. అక్కడికి నేనే వెళ్తా. నిజంగా యూరియా కొరత ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటాం. యూరియా కొరత లేకున్నా దుష్ప్రచారం చేస్తే జైలులో వేస్తాం.

ప్రతిపక్ష హోదా అడగడానికి వైకాపాకు బుద్ధి ఉందా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేము కాదు.. ప్రజలు. వాళ్ల అరాచకాలు చూసి.. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. గులకరాయి, గుండెపోటు, కోడికత్తి డ్రామా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజా సమస్యలపై శ్రద్ధ ఉంటే.. అందుకు అనుగుణంగా పనిచేయాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అదొక ఫేక్ పార్టీ.. ఆ మాట అన్నది అందుకే..**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఒక ఫేక్ పార్టీ అని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక ప్రభుత్వాలు, అనేక నాయకులు, ముఖ్యమంత్రులను చూశానని.. కానీ ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదన్నారు. వైసీపీ ఒక ఫేక్ పార్టీ అని, నేరాలను నమ్మకున్న ఆ పార్టీ.. నిత్యం విషప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. అందుకనే తాను వైసీపీని విషవృక్షం అని పిలుస్తున్నట్లు తెలిపారు.

ఈ ఏడాది పంట పొలాల్లో ఫెర్టిలైజర్ వినియోగాన్ని కాస్త తగ్గించి.. 33 లక్షల మెట్రిక్ టన్నులు వాడేలా చూస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం ఒక టార్గెట్ పెట్టుకుని.. అన్ని జిల్లాలో ఎరువులు అందిస్తోందన్నారు. జిల్లాల వారీగా అందుబాటులో ఉన్న యూరియా స్టాక్ వివరాలను వెల్లడిస్తున్నామని తెలిపారు. 94892 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్‌కి సంబంధించి 81750 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో ఈ ఏడాది రైతులు యూరియాను అత్యధికంగా వాడారని, రెండు పంటలు వేయడంతో యూరియా వాడకం పెరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.

# ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా?

-మొదటిపేజీ తరువాయి

మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరో వైపు ప్రైవేటు వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. %ూాజూ%లకు, %=దీఖ%లకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో %=దీఖ%ల ద్వారా 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే సప్లైచేశాం. %ూాజూ%ల ద్వారా మార్కెట్ రేటు కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమీషన్ల కోసం కాదా? ..మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. ..క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు.

..ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది.



..మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?" అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. "మేం ఏర్పాటు చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. పంటలు, వాటికి లభిస్తున్న ధరలపై రియల్‌టైం డేటా ను మూలనపడేశారు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బీకేల వ్యవస్థను నాశనం శారు. ఉచిత పంటలబీమా కు పాతరవేశారు. . మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే.

%..ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటుంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ" అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.

# సీబీఐకి సుగాలి ప్రీతి కేసు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ సుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి కూడా ఇటీవల ఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా






నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . ఉద్యోగం కూడా వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. అలాంటి తమపై సుగాలి ప్రీతి తల్లి విమర్శలు చేయడం బాధకరమంటూ పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సబ్బు, లిక్విడ్ అవసరమే లేదు గిన్నెలు క్లీన్ చేయడానికి బిర్యానీ ఆకులు ఉంటే చాలు,ఎలా వాడితే వంటసామాన్లు మెరుస్తాయో తెలుసానేను చేసిన పోరాటాన్ని సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరం: పవన్ కళ్యాణ్‌ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి తల్లి కూడా స్పందించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం, పొలం, ఉద్యోగం అన్నీ వెనక్కి ఇచ్చేస్తానని.. తన కుమార్తెను వెనక్కి తీసుకురాగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తనకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌ల్లో ఏపీ చేనేత వస్త్రాలు

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ కామర్స్ లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతో పాటు రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్ లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంతో పాటు దేశ వ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, టెక్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షో రూమ్ లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఆన్ లైన్ లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థలకు ఈ 40 ఆప్కో షో రూమ్ లను అనుసంధానం చేసింది. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే...మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనతో చేనేత రంగంలో ఉత్సాహం నెలకొంది. చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్ తో ఒప్పందాలు చేసుకున్నాం. ముఖ్యంగా ఈ కామర్స్ లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్ లైన్ లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించామని మంత్రి వెల్లడించారు.


## లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కానీయం

-మొదటిపేజీ తరువాయి

సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి, విధానాలు రూపొందిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం. ఎం. నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీవీఎస్ ప్రసాదరావు,సునీల్ రాజ్ కుమార్, లిడ్ క్యాప్ మేనేజన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలగా మార్చాలి

**విశాఖపట్నం:** ప్రజాధనంతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాఖ (పిచ్చి ఆసుపత్రి)గా మార్చాలని గోవా గవర్నర్ పి.అశోక్‌గజపతి రాజు సలహా ఇచ్చారు. క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం విశాఖలో ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడారు. "అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. చాలా ఏళ్లు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాను. అప్పుడు సంక్షేమం కోసం అప్పులు చేసేవారు. కానీ, గత ప్రభుత్వంలో అన్ని తాకట్టులో పెట్టడం చూశా. విశాఖలో ప్రజాధనంతో కట్టిన రుషికొండ ప్యాలెస్ పెచ్చులు ఊడిపోయాయని తెలిసింది. అదే రూ.600 కోట్లు ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యేది. ఈ ప్యాలెస్‌ను ఏం చేయాలని ప్రభుత్వం ప్రజలను అడుగుతోంది. దానిని పిచ్చి ఆసుపత్రి చేస్తే మంచిదని నా ఉచిత సలహా. కనీసం దానిని కట్టిన దుర్మార్గులకి ఆ సముద్ర గాలి తగులుతుంది. ఆ భవనాల ద్వారా ఎలాంటి ఆదాయం రాదు. ప్రజాధనాన్ని ప్రజా హితం కోసం వాడాలి. మన అందరినీ ఇబ్బంది పెట్టారు. మనో ధైర్యంతో నిలబడాలి.. లొంగిపోకూడదు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు వదిలిన వారికి మనమేం విలువ ఇస్తున్నామో ఆలోచించాలి. మన వీర సైనికులు ప్రపంచానికి మన సత్తా చూపించారు. అన్ని దేశాలకు ఒక పాఠం నేర్పించాం" అని అశోక్‌గజపతిరాజు అన్నారు.



# జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జిఎస్టి ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జిఎస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జిఎస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్టు తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళ్లు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల మొదలైంది.

# సంపాదకీయం

## గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా

దాదాభాయి నౌరోజీ కాంగ్రెస్ పార్టీకి వాస్తవానికి ప్రాతఃస్మరణీయులు. ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఆయన ఒకరు. మూడు పర్యాయాలు జాతీయ కాంగ్రెస్ వార్షిక సభలకు అధ్యక్షత వహించిన నాయకులు. నౌరోజీ జీవిత చరిత్ర 19 వ శతాబ్దంలో భారతీయ జాతీయవాదుల పోరాటాలను స్పష్టంగా తెలుపుతుంది. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తారు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించారు. 1892 నుండి 1895 వరకు ఇంగ్లాండ్ చట్టసభ అయిన యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగారు. ఆయన ఆ పదవి పొందిన మొదటి ఆసియా వ్యక్తి. దాదాభాయ్ నౌరోజీ (సెప్టెంబర్ 4, 1825 – జూన్ 30, 1917) పార్సీ మతానికి చెందిన విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకులు, బ్రిటీష్ చట్టసభ సభ్యుడైన తొలి ఆసియా ఖండ వాసి అయిన దాదాభాయ్ నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, బొంబాయిలో నవసారిలో ఒక పార్శీ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మత పురోహితులు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల ఎలిఫెన్‌స్టోన్ ఇనిస్టిట్యూట్‌లో చదివారు. తరువాత అక్కడే ఆచార్య పదవిని పొందారు. మహిళలకు విద్యను ప్రోత్సహించ డానికి జరిగిన ప్రత్యేక తరగతులలో ఆయన బోధించారు. తన జొరాస్ట్రియన్ మతంలో సంస్కరణల కోసం ఆయన పాటు పడ్డారు. నౌరోజీ ఆలోచనలు, ఆర్థికశాస్త్రంపై ఆధారపడినవి. కామా అండ్ కో' అనే కంపెనీలో భాగస్వామి కావడానికి 1855 సంవత్సరంలో ఆయన లండన్ వెళ్లారు. ఆ కంపెనీ లివర్‌పూల్ లో బ్రిటన్‌లో స్థాపించబడిన మొదటి భారతీయ కంపెనీగా అవతరించింది. భారత స్థితి గతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పారు. నౌరోజీ ఇంగ్లాండ్‌లో లిబరల్ పార్టీలో చేరారు. మూడేళ్లలో దాదాభాయ్ రాజీనామా చేసి, తన సొంత వ్యాపార సంస్థ 'దాదాభాయ్ నౌరోజీ అండ్ కో.' ప్రాంభించారు. ఇంగ్లండ్‌లో భారతీయుడు స్థాపించిన తొలి వాణిజ్య సంస్థ అదే. 1865 నుండి 1866 వరకు, లండన్ విశ్వ విద్యాలయ కళాశాలలో గుజరాతీ భాషా ఉపాధ్యాయులుగా కూడా పనిచేశారు. 1865 లోనే, భారతీయ రాజకీయ, సామాజిక మరియు సాహిత్య సమస్యలు మరియు విషయాలను చర్చించి, ఇంగ్లాండ్ ఓటర్లకు అనుకూలంగా మార్చడం ఉద్దేశ్యంతో దాదాభాయ్ నౌరోజీ 'లండన్ ఇండియన్ సొసైటీ'ని స్థాపించారు. ఆయన 'ఈస్ట్ ఇండియా అసోసియేషన్' ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ యొక్క ప్రధాన సంస్థ, స్థాపన ప్రధాన ఉద్దేశం బ్రిటిష్ వారి ముందు భారతీయుల శక్తిని బలోపేతం చేయడం. 1874 లో బరోడా ఇన్స్టిట్యూట్ యొక్క మున్షి పోస్ట్ బాధ్యతను స్వీకరించారు. 1875 లో, అతను బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు అయ్యారు. నౌరోజీ 1886 లో మొదటిసారిగా బ్రిటిష్ పార్లమెంట్ పదవి కోసం పోటీ చేసి, ఓటమి పాలు కాగా, 1892 లో తన రెండవ ప్రయత్నంలో విజయం సాధించి, హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికైనారు. బ్రిటిష్ పార్లమెంటులో ఎన్నికైన మొదటి ఆసియా వ్యక్తిగా 1892 నుండి 1895 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్?డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగారు. బ్రిటిష్ పార్లమెంట్ లో భారత ఉప ఖండంలో వలస రాజ్యాల దోపిడీ సమస్యను మొదట లేవనెత్తారు. 1895 సంవత్సరానికి భారత వ్యయంపై రాయల్ కమిషన్ సభ్యులుగా కూడా నియమించ బడ్డారు. బరోడా మహారాజు శయాజీరావు గైక్వాడ్ కాలంలో సంస్థాన దివానుగా పని చేసారు. 1874 లో, ఆయన బరోడా ప్రధాన మంత్రి, 1885 నుండి 1888 వరకు ముంబై శాసన మండలి సభ్యుడయ్యారు. అలా ప్రజా జీవితంలో ప్రవేశించిన ఆయన "గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా" గా ప్రసిద్ధి గాంచారు. భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులు సురేంద్రనాథ్ బెనర్జీతో పాటు వ్యవస్థాపకుల్లో ఒకరు. 1886 లో నౌరోజీ దాని అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1893 లో లాహోరులో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశానికి రెండోసారి అధ్యక్షత వహించారు. 1906 లో జరిగిన కలకత్తా సమావేశానికి కూడా అధ్యక్షత వహించి మూడు సార్లు ఈ పదవి పొందిన తొలి నాయకులుగా అవతరించారు. దాదాబాయి నౌరోజీ పలు గ్రంథాలు రచించారు. ఆయన రాసిన పుస్తకం "పావర్టీ మరియు అన్బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ తరలిస్తున్న నిధుల గురించి వివరించిన మొదటి పుస్తకం. అలాగే పార్సీల మర్యాదలు మరియు ఆచారాలు, యూరోపియన్ మరియు ఆసియాటిక్ జాతులు, భారత దేశానికి కావలసినవి మరియు సాధనాలు, భారత దేశంలో పేదరికం మరియు బ్రిటిష్ రహిత నియమం, పార్సీ మతం తదితర రచనలు చేశారు. ఆయన 30 జూన్ 1917 న మరణించారు. బ్రిటిష్ పార్లమెంటులో భారతీయుల కోసం వాదించిన, బ్రిటిష్ విధానాలను విమర్శించిన నిజమైన జాతీయ వాది దాదా భాయిని ప్రతి భారతీయుడు గుర్తెరగాల్సిన అవసరం ఉంది.

## ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్

### ఎస్ఆర్ పురం సహకార సంఘ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి




**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పై లేని పోనీ ఆరోపణ చేస్తే ఖబడ్దార్ అని ఎస్ఆర్ పురం మండ ల సహకార సంఘం అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి అన్నారు బుధ వారం ఎస్ఆర్‌పురం మండలం గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ ప్రెస్‌క్లబ్‌లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇంటికి సిట్ అధికా రులు ఎందుకు వచ్చారు. వైసీపీ నాయకులు అందరికీ తెలు సు, సిట్ అధికారులు వచ్చినప్పుడు ఇంట్లో సిట్ అధికారుల కాళ్లను నారాయణ స్వామి పట్టుకున్నాడు. ఇది వాస్తవం అని అక్కడ జరిగిన సన్నివేశాన్ని మాఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలి పారు దానికి వైసీపీ నాయకులు ఎమ్మెల్యే పైన లేని పోని ఆరో పణలు చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు వైసిపి హయాం లోనే ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా మద్యం మాఫియా అన్ని రకాల మాఫియా జరిగింది. ఎస్ ఆర్ పురం మండలం లో ఆంజనేయులుస్వామి గుడి ఎదురుగా ఉన్న కొండను గుం డు కొట్టించింది. వైసిపి నాయకులు మీరు కాదా మా ఎమ్మెల్యే వచ్చి16 నెలలు అవుతుంది, మీరు పది సంవత్సరాలుగా నారాయణస్వామి ఎమ్మెల్యేగా ఉన్నారు. పదహారు నెలల్లోఎంత అభివృద్ధి జరిగింది, 10 సంవత్సరాలలో అభివృద్ధి ఎంత జరిగిందో ఒకసారి మీరే తేడా చూడండి మా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఒక్కరోజు ఆదాయం కోటి రూపాయలు ఆయన సిప ఫ్సి హాస్పిటల్ పెట్టుకుని 70 వేల మందికి పైగా పిల్లలు పుట్టించిన ప్రత్యక్ష దైవం మా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మా ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌పైన అవనీతి ఆరోపణలు చేస్తే ఊరుకోం.. అని వైసిపి నాయకులకు ఘాటుగా నిరం జన్ రెడ్డి హెచ్చరించారు. అలాగే సహకార సంఘ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. నారాయణస్వామి చిన్నతనం నుంచే సారా వ్యాపారం చేసి సారాను ప్రతి దళితువాడలో ప్రోత్సహించిన ఘనత నారాయణస్వామికి దక్కుతుంది. సారా ద్వారానే సర్పం చి నుంచి సమితి అధ్యక్షుడు వరకు ఏది గాడు ఇలా సారా అమ్మి నారాయణస్వామి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇది చూసే వైసిపి ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ మంత్రిగా నారాయణ స్వామికి ఇచ్చింది అనే నారాయణస్వామిని గాటుగా హెచ్చరి ంచిన సింగల్ విండో డైరెక్టర్ నాగరాజు మాజీ సర్పంచ్ కుప్ప య్య మాట్లాడుతూ... నారాయణస్వామి నువ్వు 10 సంవత్స రాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నావు. నియోజకవర్గంలో ఏ దళితుడినైనా అభివృద్ధి, చేశావా నీస్వార్థం కోసం కార్వేటిన గరం జడ్పిటిసి పదవి నీ భార్యకు ఇప్పించుకొని స్వార్థ రాజకీ యం చేశావు, మా ఎమ్మెల్యే దళితుల అభివృద్ధి కోసం నిరంత రం కృషి చేస్తున్నారు అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం అని తెలిపారు. అలాగే బూత్ ఇన్చార్జి గజేంద్ర మాట్లాడుతూ.. మా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఇప్ప టికే నియో జకవర్గంలో మూడు పరిశ్రమల ప్రతినిధులను తీసుకొచ్చారు. ఇక్కడ పరి శ్రమలో ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా మా ఎమ్మెల్యే పని చేస్తున్నారు. చిత్తూరు జిలా లో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఎక్కడ జరగలేదు, మా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పైన ఏదైనాఅను చిత వాక్యాలు చేస్తే ఊరుకోమని గజేంద్ర తెలిపారు ఈ కార్యక్ర మంలో నియోజక వర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, మండ ల యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి, మంగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం జయరాజ్ మండల ప్రధాన కార్యదర్శి లోకనా థం ములురుచెరువు నీటి సంఘ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి సురేష్ ఢిల్లీ నరసింహారెడ్డి మధు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సత్యనారాయణకి ఘనంగా సన్మానం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:** కుప్పం మున్సిపల్ ఆఫీసులో మేనేజర్‌గా విధులు నిర్వహించిన సత్యనారాయణ బుధవారం నా డు పదవి విరమణ పొందిన సందర్భంగా కుప్పం మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ శ్రీనివాస రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, కౌన్సిలర్లు సోము శేఖర్, సురేష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ ఉమాపతి, మరియు నరేష్, సుబ్బులు సత్యనారాయణకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానిచడం జరిగింది.

## వెంకటముని భౌతికాయానికి నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ రెడ్డెపల్లి హెచ్. డబ్ల్యు. గ్రామంలో మాజీ సర్పంచ్ మొగిలయ్య తండ్రి వెంకట ముని భౌతికా యానికి నివాళి అర్పించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బర్తే చాణుక్య ప్రతాప్ నియోజకవర్గం బిసి సెల్ అధ్య క్షులు శివరాం యాదవ్ మల్లికార్జున యాదవ్ గ్రామ కమిటీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు మురుగయ్య, బోయ జయచంద్ర, యువనాయకులు తాతిరెడ్డి గుణశేఖర్‌రెడ్డి, సుధా కర్. ఈ సందర్భంగా తాతిరెడ్డి గుణశేఖర్ రెడ్డి, వెంకటముని దహనక్రియల సంస్కరణలకు గాను ?5,116/-, విరాళంగా ఇచ్చారు.

## కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా అంతరిక్ష 2కె 25 ప్రారంభం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:** కుప్పం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యం లో జాతీయస్థాయి సింపోజియం –అంతరిక్ష 2%ఖ%25 సెప్టెంబర్ 3, 4తేదీలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 140 పైగా విద్యార్థులు హాజరై, తమ ప్రతి భను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఏ. సురేష్ బాబు(డైరెక్టర్, అడ్మిషన్స్ సాఫ్ట్వేర్ అభివృద్ధి సెల్, జెఎన్టియుఏ – అనంతపురం) మాట్లాడుతూ, విద్యార్థులు ప్రస్తుత కాలంలో ఎదురవుతున్న స్థానిక సమస్యలను గుర్తించి, వాటికి పోటీపడే సృజనాత్మక పరిష్కారాలు కనుగొనాలని సూచించారు. కొత్త నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా జ్ఞానం పెంపొందించు కోవడం, దాని ఆధారంగా సుస్థిరమైన వృత్తిని నిర్మించుకోవాలని ప్రోత్స హించారు. వైస్ చైర్మన్ డా. సునీల్రాజ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా కార్యక్రమాలతో పాటు ఇలాంటి సింపోజియంలలో పాల్గొని ఆలోచనల మార్పిడికి, జ్ఞానసముపార్జనకు ప్రయత్నం చేయాలన్నారు. ఇలాంటి చర్యలు కేవలం సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే కాకుండా, వ్యక్తిగత సంబంధాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కూడా పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సింపోజియం లో దేశవ్యాప్తంగా విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్స్, ప్రాజెక్ట్‌ఎగ్జిబిషన్స్, టెక్నికల్ క్విజ్ వంటి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. తమ ప్రతిభను ఎత్తి చూపుతూ, సాంకేతిక నైపుణ్యా లతో పాటు సృజనాత్మక ఆలోచనలను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమప్రతిభ కన బరిచిన విద్యార్థులకు డా. సుధాకర్ బాబు బహుమతులను బహుకరించారు. ప్రతి ఒక్కరూ తమ విజయవంతమైన విజ యానికినిర్దిష్టమైన ప్రణాళిక, కృషి ఎంతో అవసరం అని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ డా. భాస్కరన్, విభా గాధిపతి డా. కె లోగేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 03:** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఇటీవల విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను మండలంలోని డీలర్ల వద్దకు చేరగానే ఆయా పరిధిలోని డీలర్లు స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ఈ స్మార్ట్ కార్డులను ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు డీలర్ వద్ద తీసుకోవచ్చునని మండల రెవెన్యూ అధికారులు తెలియజేసినారు.

## గిరి పుత్రుడు రఘు పై దాడి

### ప్రధమ చికిత్స అనంతరం కుప్పం పిఏఎస్ కు తరలింపు..





**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్ , సెప్టెంబర్ 03:** వీకోట మండలం మధురం దొడ్డి పంచాయతీ నడ మంత్రం గ్రామానికి చెందిన చిత్తూరు పార్లమెంటరీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రఘుపతి పై గ్రామములో కొందరు భయంకరంగా దాడి చేసి నారు. అడ్డువచ్చిన రఘుపతి మరియు రాంబాబు పై కూడా దాడి చేయడానికి ప్రయత్నించగా క్షణకాలంలో రాంబాబు తప్పించుకోగా రఘుపతి పై మూకుమ్మడి దాడి చేసి విపరీతంగా గాయ పరచగా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామములోనికి వెళ్లి రఘుపతిని రక్షించి వీకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఇక్కడ డాక్టర్లు ప్రథమ చికిత్స అనంతరం కుప్పం మెడికల్ కళాశాలకు 108 వాహనం ద్వారా తరలించడం అయినది. రఘుపై జరిగిన దాడి చేసినవారు గోవిందప్ప, చిరంజీవి, నాగేంద్రబాబు, కృష్ణమూర్తి, అనసూయ, నాగభూషణం, నాగరత్న, కార్తీక్, సురేష్‌లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు అని గొడవలకు సంబం ధించిన వివరాలపై పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజా కోసం

చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

WANTED

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143